# ఆం.ప్ర. గ్రామీణ ఉపాధిహామి పథకము

(జాతీయ గ్రామీణ ఉపాధిహామి చట్టం - 2005 NREGA ప్రకారం)

## గ్రామీణ ప్రాంతాల్లోని వికలాంగులున్న కుటుంబాలకు సంవత్సరానికి 150 పని దినములు

మీరు చేయవలసినదేమిటంటే :

1. పంచాయితీలో పేరును నమోదు చేసుకొని ఉపాధి కార్డు పొందవలెను.
2. పనికొరకై దరఖాస్తు చేసుకొని పంచాయితీ కార్యదర్శి ద్వారా రశీదు పొందవలెను.
3. దరఖాస్తు చేసుకున్న 15 రోజులలోపు పని కల్పించనిచో రోజువారి నిరుద్యోగ భృతికి అర్హులు.

**As per G.O.Ms.No.80, dt.22-03-2006, APREGS Guidelines The Government of Andhra Pradesh Entitles 150 days of Guaranteed Wage Employment to Persons with disabilities House holds in Rural Areas under NREGA**

**Govt.of A.P., Circular NO.558/APREGS/Guidelines, dt. 23-2-2006**

గ్రామీణ ప్రాంతాల్లో అంగవైకల్యం కలవారు ఎవరైనా పనికోసం దరఖాస్తుచేస్తే వారు చేయగలిగిన పనిని వారికి కేటాయించాలి. కార్యక్రమంలో భాగంగా గుర్తించిన సేవల రూపంలో కూడా వారికి పనిని కేటాయించాలి. పని జరిగే ప్రదేశాల్లో కూలీలకు నీరు అందించడం, ఆయాగాను, గ్రామ సమాచార గోడమీద సమాచారం వ్రాయడం, నర్సరీలు, నీడ ఏర్పాటు చేయడంవంటి పనులను వారికి అప్పగించవచ్చు. (4.4.9)

ఎ. నర్సరీలు– నీళ్ల పోయడం, కలుపుతీయడం, మట్టి నింపడం, ఎరువు కట్టడం.
బి. ఎక్కడ వీలైతే అక్కడ మొక్కలకు నీళ్ల పోయడం.
సి. పని చేసేచోట కూలి చేసేవారికి మంచినీళ్ల తెచ్చి అందించడం.
డి. పని చేసేచోట మహిళల పిల్లలను చూసేందుకు ఆయాగా.

**సామాజిక తనిఖి – సమాచార హక్కు :** సమాచార హక్కు చట్టం క్రింద **NREGA** పథకానికి మండల స్థాయిలో ప్రోగ్రాం అధికారి, పంచాయితీ స్థాయిలో కార్యదర్శి సమాచార అధికారులుగా (పి.ఐ.ఓ) ఉంటారి. పథకం క్రింద జిల్లా కలెక్టరు ప్రాజెక్టు కో–ఆర్డినేటర్ హోదాలో అప్పిలేట్ అధికారిగా వ్యవహరిస్తారు. ప్రజల పరిశీలనార్థము చెల్లింపు ఉత్తర్వులు హాజరు పట్టికలు పనుల అంచనాలు అన్ని కూడా ప్రజలకు అందుబాటులో ఉండాలి. వికలాంగులకు సంబంధించిన అంశాలపై కూడా సమాజిక తనిఖి, సమాచార హక్కు ప్రకారం అన్ని వివరాలను అన్ని స్థాయిలలో తెలుసుకోవచ్చును.

- **NREGA పథకంలో వికలాంగుల అవకాశములను తిరస్కరించుట చట్టరీత్యా శిక్షార్హము..**
- వికలాంగులచట్టం 95, చాప్టర్ 8 ప్రకారం వికలాంగులకు అనుకూలవాతావరణం కల్పించి ఏ అడ్డంకులు కలుగకుండా సమాన అవకాశాలు పూర్తి భాగస్వామ్యం, హక్కుల పరిరక్షణ కల్పించాలి. సెక్షన్ 40 ప్రకారం 3% నిధులు తక్కువ కాకుండా కేటాయించాలి.
- వికలాంగుల చట్టం సెక్షన్ 69 ప్రకారం వికలాంగులకు సంబంధించిన ప్రయోజనాలను దుర్వినియోగం చేసినా, చేయాలని ప్రయత్నించిన 2 సం.లు జైలు లేదా రూ. 20,000/- వరకు జరిమానా, లేదా రెండు విధించవచ్చును.

**ఆం.ప్ర.వికలాంగుల నెట్‌వర్క్** (NPdO)
Network of Persons with disAbilities Organizations
16-11-310/14/5/1బి, మలక్‌పేట, హైదరాబాదు, ఫోన్, 040-24559294, 24551017
E-mail: npdo2npdo@yahoo.com, npdoap@gmail.com